# నీటి కథలు

ఫలానా నది ఫలానా పర్వతాలలో పుట్టి ఫలానా సముద్రంలో పడుతుందని ప్రతి నదినీ గురించి మనం పాఠశాలల్లో నేర్చుకున్నాం.

అయితే ప్రతి నదికీ పుట్టుక స్థలమైతే వుంటుంది కాని ఈ మాట నిజమేగాని ప్రతి నదీ వెళ్ళి సముద్రంలో కలవదు. కొన్ని నదులు మధ్యలోనే అంతర్థానమై పోతాయి. పామిర్స్‌లో పుట్టిన జెరావ్‌షాన్ నది అలాంటి వాటిలో ఒకటి. అది పర్వతాలనుంచి దూకివచ్చి మధ్యఆసియా యెడారి భూమిలో ప్రవేశించి కొన్ని వందల శాఖలుగానూ, కొన్ని వేల పాయలు, గుంటలుగానూ విడిపోయి బుఖారా, కారాకుల్, ఒయాసిస్‌లో అంతర్థానమైపోతుంది.

* * *

ఉప్పునీటి సరస్సులున్నాయని ప్రతి బడిపిల్లవాడికి తెలుసు. అలాంటిదే కారు ఉప్పు నీటిసరస్సు ఒకటి తుర్కమేనియాలో వుంది. దాని పేరు దుబ్‌కాన్ సరస్సు. ఆ నీటిలో ఉప్పు ఎంత ఎక్కువగా వుంటుందంటే సరస్సు ఉపరితలంమీద ఉప్పుతెట్టు కడుతూ వుంటుంది. వేసవి కాలంలో వందలాది స్థానిక ప్రజలు ఆ సరస్సులో స్నానాలు చేస్తూ వుంటారు. ఆ స్నానాలవల్ల కీళ్లవాతం నయమవుతుందట.

* *

ఒకానొక నది తన ప్రవాహ మార్గాన్ని మార్చుకోడానికి కూడా ఉప్పు కారణం అయింది. అయితే ఆ పని మానవుని సహాయం లేనిదే జరగలేదనుకోండి. 150 సంవత్సరాల క్రితం వరకూ కూబన్ నదినల్ల సముద్రంలో పడుతూ వుండేది. ఈనాడది అజోవ్ సముద్రంలో పడుతోంది. 1819లో స్థానిక కొసాక్‌లు అజోవ్ సముద్ర జలాలను మంచినీటిగా మార్చాలనే సంకల్పంతో కూబన్‌నదిని అందులోకి మళ్ళించడానికిపూనుకున్నారు. కూబన్ నదికూడా ఆ సహాయాన్ని ఉత్సాహంతో అందుకుని తన పాత ప్రవాహ మార్గాన్ని పూర్తిగా వదలిపెట్టి హృదయపూర్వకంగా వెళ్ళి అజోవ్ సముద్రంలో కలుస్తోంది. ఈనాడు అజోవ్ సముద్ర జలాలలో ఉప్పుపాలు 1 శాతం మాత్రమే వుంది.

# విజ్ఞానప్రగతి

కొన్ని నదులు అసందర్భంగా ప్రవర్తిస్తాయి. అవి తరుచుగా రెండు శాఖలుగా చీలి ఎదురుబదురు మార్గాలలో ప్రవహించి వేరు వేరు సముద్రాలలో పడతాయి. ఉత్తర రష్యాలోని పిజ్మానది అలాంటి వాటిలో ఒకటి.

* * *

యూరల్స్‌లోని స్లయిద్కోయి సరస్సులోని జలాలు క్షారజలాలు. ఆ ప్రాంతంలో సబ్బుల అమ్మకం చాలా తక్కువ. ఎందుచేతనంటే, అక్కడి ప్రజలంతా తమ బట్టలు ఆ సరస్సులోనే ఉతుక్కుంటారు. ఆ నీటిలో బట్టలను ముంచి ఉతికితే చక్కని నురుగు వచ్చి మురికి అంతా పూర్తిగా వదలిపోతుంది. నూనె మరకలు కూడా పోతాయి.

★

చెప్పు విసురుతుందా దానికదృ నెత్తికెక్కయిరా." "ఇది నీకుజరిగిన ఇన్‌సల్ట్ కాదు మాకందరికీ. అంటే ఈ కాలేజీలో మూతిమీద మీసంవున్న ప్రతి మగవాడికి జరిగిన అవమానమిది. దీనికి తగిన శాస్తిచేసి తీరాల్సిందే." "చెప్పు మువ్వు. యేంచెయ్యమంటే అదిచేస్తాము ... దాని కాళ్ళు చేతులు కట్టి నీ ముందు పడెయ్యమంటే పడేస్తాము. చెప్పు: యేంచెయ్యమంటావో చెప్పు!

అంటూ నాచుట్టూచేరి నన్ను ఉక్కిరి బిక్కిరి చేశారు. విషయం నాచేతిని దాటిపోయింది. నేనిప్పుడు "సువర్చలను యేం చేయాల్సిన పని లేదు" అన్నా ఎవడూ వినేట్టులేదు. యేదో చెయ్యకపోతే నన్ను చచ్చుదద్దమ్మక్రింద జమ కట్టేట్టున్నారు. నేను యిన్నాళ్ళుగా రౌడీగా తిరిగింది లీడర్‌గా తిరిగింది. కేవలం పోజుకోసమే నంటారు "పైనపటారం లోన లొటారం" అని గేలి చేస్తారు. ఏది ఏమైనా రౌడీగా, లీడర్‌గా నా పేరు ప్రతిష్ఠలు సన్నగిల్లటం నా కేమాత్రం యిష్టంలేదు. పైగా ఇది నా వ్యక్తిగత సమస్య కాదని. కాలేజీలోని వెయ్యిమంది విద్యార్థులకు సంబంధించిన సమస్యయని ప్రతివాడు నాతో గొంతు చించుకొని చెప్పటం నాకెంతోసంతృప్తిని కల్గించింది. ఇవ్వాళ నేనుయేమీచేయకుండా చచ్చుదద్దమ్మలాపడివుంటే నాతోటి వేయిమంది విద్యార్థులను అవమానించిన వాడినౌతాను. అందువల్ల నేను యేదో చేయాలి నాతోటి విద్యార్థుల పరువును నిలబెట్టాలి.

"ఇంతకునన్నేంచెయ్యమంటారో మీరేచెప్పండి అన్నాను వాళ్ళతో. చాలా సేపు తర్జనభర్జనలు జరిగాక చివరకు మాఆచారిగాడు సూచించిన ఒకప్లాను అందరికీ నచ్చింది. వాడి ప్లాను ఇది.

రేపు సువర్చల కాలేజీ గేటులో ప్రవేశించగానే అంతా వెంటపడాలి. తర్వాత నేను సువర్చలసమీపానికి వెళ్ళి ఆమెను ఆపాలి, అలాగే ఆమెను నానా అల్లరి చెయ్యాలి. నాస్నేహితులందరి ముందునాకు క్షమాపణ చెప్పుకునే వరకు రోజూ ఇలాగేజరుగుతుందని ఆమెను హెచ్చరించాలి. ఈప్లాను నాకునచ్చింది. రెడ్డిగాడిప్లాను కంటె ఇది చాలానయం. దీనికి నేనుఒప్పుకున్నాను. రేపేదీనిని అమలు పరచాలని ఏకగ్రీవంగా ఆమోదించాము. ఈప్లాను 'ఉత్తవెధవప్లాను' అని అభిప్రాయపడ్డాడు రెడ్డి.

ఏమైనా నన్ను ఘోరంగా వంచించిన సువర్చలకు తగిన శాస్తి జరుగబోతున్నదన్న ఫీలింగ్ నన్ను చాలా ఓదార్చింది. పైగా నామీద ఈగవాలినా సహించని స్నేహితులు నాకు ఉన్నారన్న నమ్మకం కూడా నాకు ఎంతో సంతృప్తిని కల్గించింది.

## 12

తెల్లవారింది. 8 గంటలకే రెడ్డి, ఆచారి గోవిందు మొదలైన గుంపంతా వచ్చేసింది. అందరమూ తయారై అయ్యర్ హోటల్లో టిఫిని (అయ్యర్ హోటల్లో మేము ఎంతతిన్నా, యేదితిన్నా బిల్లు చెల్లించాల్సిన పనిలేదు) కాలేజికి బయల్దేరాము.

కాలేజి సమీపించేటప్పటికి మా గుంపు చాల పెద్దదైంది. ప్రతివాడుయేదో వాగుతూనే వున్నాడు. కేరింతలు కొడ్తున్నాడు. కాని నాలోపల మాత్రం యేదో దడ ప్రారంభమైంది. జరుగబోయేది ఊహించుకుంటే గుండెలు గుబగుబ లాడాయి. అకస్మాత్తుగా వళ్ళంతా చెమటలు కారటం మొదలైంది. క్షణక్షణానికి నా చుట్టూ వున్న గుంపులో ఉత్సాహం ఎక్కువైంది. మామూలుగా ఒకడు కుక్కలా, మరొకడు నక్కలా యింకొకడు గాడిదలా అరుస్తూనే వున్నాడు. అంతా యేదో బ్రహ్మాండమైన విందును ఆరగించబోతున్నట్లుగా మురిసి పోతున్నారు. నేను మాత్రం వాళ్ళల్లో ఒకడిని కాలేక పోయాను. వాళ్ళ మధ్యలోనే ఉన్నా, వాళ్ళకూ నాకూ కొన్ని కోట్ల మైళ్ళ యెడమైనట్లు ఫీలయ్యాను. మొదటిసారిగా స్టేజీ ఎక్కబోయే కుర్రాడిలా వణికి పోతున్నాను. ఈ పరిస్థితుల్ని ఎందుకు తెచ్చుకున్నానని నన్ను నేను తిట్టుకోవటం కూడా మొదలైంది. ఈ రౌడీవేషాలు ఎందుకు వేశాను? నా చుట్టూ ఈకుక్కల్ని, నక్కల్ని ఎందుకు చేర్చుకున్నాను? సువర్చల జోలికి ఎందుకు పోయాను? చెప్పుదెబ్బల వరకు ఎందుకు తెచ్చుకున్నాను. నేనో ఫూల్‌ని... నేనో ఇడియట్‌ని...

కాలేజి మైన్ గేటు వచ్చేసింది.

తొమ్మిది దాటింది. రోజూ తొమ్మిదిన్నరకు సువర్చల కాలేజీ గేటులో ప్రవేశిస్తుంది. అసలు ఈరోజు సువర్చల కాలేజికి రాకపోతే బావుండును. నిన్న అంత గొడవ జరిగిందికదా: ఇవ్వాళ కాలేజీలో ఏం గోల జరుగుతుందో యేమోనని సువర్చల కాలేజికి రాకపోతే ఎంత బావుండును అన్న ఆశ కల్గటంతో కొంచెం మన స్థిమితం కల్గింది. వేయి దేవుళ్ళకు మొక్కుకున్నాను

[ సశేషం ]